క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంత్రాలు

కుషాయిగూడ: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా కుషాయిగూడ, ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ అర్చన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ఫీడర్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయం, మహేష్‌నగర్, ఈసీఐఎల్ ఎక్స్, కమలానగర్ పార్కు, అయ్యప్పస్వామి టెంపుల్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, అణుపురం ఫీడర్ పరిధిలోని శ్రీరాంనగర్, అనుపురం, ఎల్‌ఐజీ, రాధిక, మౌలాలి మెయిన్ రోడ్డులో, ఎంఐజీ కాలనీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కరంటు ఉండదన్నారు.

మల్లాపూర్: నాచారం 11 కెవీ సాయిబాబా టెంపుల్ ఫీడర్, నాచారం ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను రాఘవేంద్రనగర్, రవీంద్రనగర్, ముత్యాల బావి, శాంతి గార్డెన్, ఇందిరానగర్, నాచారం ప్రధాన రహదారి, శాంతి 11 కేవి శాంతి గార్డెన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ దశరథ తెలిపారు.

మదర్సాకు విరాళం

రామంతాపూర్ : గాంధీనగర్‌లోని జామియా ఉల్ ట్రస్ట్ మదర్సాకు మంగళవారం టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహ్మద్ జహంగీర్ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు హఫీజ్, మొయిన్, సర్ఫారాజ్, అశ్వాక్, మస్తాన్‌తో పాటు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేష్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ అఫ్జల్ మంగళవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

ఉత్తమ పారిశుద్ధ్య వర్కర్‌గా బొల్లం లక్ష్మి



మంత్రి చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న లక్ష్మి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యంలో ఉత్తమ సేవలు అందిస్తున్న బొల్లం లక్ష్మికి ఉత్తమ పారిశుద్ధ్య వర్కర్‌గా ఎన్నికైంది. ఈమేరకు 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి మాల్లారెడ్డి చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

పేదల అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు

- గృహలక్ష్మి కింద 15 వేల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం
- బీసీ బంధు కింద 300 మందికి రూ.15 కోట్లు మంజూరు
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి మల్లారెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు , నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లాలోని వనరులను ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా వినియోగించుకోవటం ద్వారా ప్రగతికి బాటలు వేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ కలెక్టరేట్ మైదానంలోఆయన జాతీయ పతాకాన్ని ఎగుర వేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టీఎస్ఐపాస్ కింద మేడ్చల్ జిల్లాలో ఇప్పటివరకు 5937 ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ శాఖల నుంచి 10,236 అనుమతులు ఇప్పించామన్నారు.



- ఘటకేసర్ సివిల్ హాస్పిటల్, ఏహెచ్ మల్కాజిగిరి, యూపీహెచ్‌సి కూకట్ పల్లి,సిహెచ్సి మేడ్చల్ లలో గర్భిణీల కోసం రూ. కోటితో స్కాన్ పరికరాలను అందుబాటులోకి తీసుకు వచ్చామని మంత్రి తెలిపారు. జిల్లాకు రూ. 50 లక్షలతో మూత్రపిండాల వ్యాధులతో బాధపడే రోగులకు ఉపయోగపడే డయాలసిస్ కేంద్రం మంజూరైందన్నారు.
- ఘట్కేసర్, కీసర, మేడ్చల్,ఎంసీపల్లి,శామీర్పేట్ మండలాలలో 47 ఎకరాల విస్తీర్ణంలో బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు.
- బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం కింద 300 మంది లబ్దిదారులకు 100 శాతం సబ్సిడీతో రూ.15 కోట్లు మంజూరు కాగా, చెక్కులు పంపిణీ చేశామన్నారు.
- మైనార్టీ బంధు పథకం కింద క్రిస్టియన్, మైనార్టీల కోసం వంద శాతం సబ్సిడీ కింద ఆన్‌లైన్ దరఖాస్తులను తీసుకుంటున్నామన్నారు.
- గృహలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 15 వేల మంది ఇళ్లు నిర్మించుకొవటానికి ఒక్కోలబ్ధిదారునికి రూ.3 లక్షల చొప్పున మంజూరు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.
- హరితహారం కింద 63.90లక్షల మొక్కల కుగాను, ఇప్పటివరకు 35.77 లక్షల మొక్కలు నాటామన్నారు. మేడిపల్లి,దూలపల్లి,కండ్లకోయ,నారపల్లి, నాగారంలో అటవీ శాఖ అధ్వర్యంలో అర్బన్ పార్కులు అభివృద్ధి చే స్తున్నామన్నారు. అటవీ భూములను రక్షించడానికి గొలుసు లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిసేక్ ఆగస్త్య ,డీఆర్‌ఓ హరిప్రియ,డీసీపీ శబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య



ప్రజాపతి (ఫైల్)

మల్లాపూర్: మల్లాపూర్ గ్రీన్ హిల్స్ కాలనీలో మంగళవారం మధ్యాహ్నం ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. నాచారం పోలీసులు తెలిపిన మేరకు.. గ్రీన్‌హిల్స్ కాలనీలో అగాచారి ఇంట్లో బీహర్‌కు చెందిన నందలాల్ ప్రజాపతి (30), రంజిత్‌లు అద్దెకు దిగారు. స్థానికంగా సిమెంటు ఫ్యాక్టరీలో వీరు పనిచేస్తున్నారు. మంగళవారం ప్రజాపతి మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండటం స్థానికులు గమనించారు. సమాచారం ఇవ్వడంతో నాచారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డితో కలిసి మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి పరిశీలించారు. మృత దేహం వద్ద కూరగాయల కోసే కత్తి ఉంది. స్నేహితుడు రంజిత్ పరారీలో ఉన్నాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



సంఘటనా స్థలం వద్ద గుమిగూడిన జనం

విద్యార్థిని అదృశ్యం

ఉప్పల్ : తల్లి మందలించిదని ఓ విద్యార్థిని అదృశ్యమైంది. ఈ సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు..చిలుకానగర్ కు చెందిన తులసి కుమార్తె భావన(14) 9 వ తరగతి చదువుతోంది. మంగళవారం తల్లి మందలించడంతో ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో పర్యటించిన మహేందర్‌రెడ్డి

మేడ్చల్ రూరల్: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, మంత్రి మల్లారెడ్డి తనయుడు చామకూర మహేందర్‌రెడ్డి మండలంలోని రాజబొల్లారం, పూడూర్, మునీరాబాద్ గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. కులసంఘాలు, ఆలయాల నిర్వాహకులకు సొంత డబ్బులు అందజేశారు. రాజబొల్లారం గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించగా, పూడూర్, మునీరాబాద్ గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్‌యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ పాల్గొన్నారు.



రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కార్మిక, యువజన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో సందడి చేశారు.



కుషాయిగూడ వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ బొంతు శ్రీదేవి..



జీతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అల్వాల్ లోతుకుంటలోని కేఆర్‌సీ ఎగ్జిబిషన్ నిర్వాహకులు నారాయణ



ఎన్ఎఫ్‌సీ గ్రౌండ్స్‌లో సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్..



సీఐఏ కార్యాలయం వద్ద చైర్మన్ గోవిందరెడ్డి

హబ్సిగూడలో జెండావిష్కరిస్తున్న కార్పొరేటర్ చేతనహరీష్

పోలీస్ అధికారులతో ఎమ్మెల్యే మైనంపల్లి



గోపాల్‌నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ...



మల్లాపూర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మల్లాపూర్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ ప్రభుదాస్..



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి



తిరంగా ర్యాలీ



ఉప్పల బబుల్స్ పాఠశాలలో..



రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు



ఎన్ఎఫ్‌సీ గ్రౌండ్స్‌లో డాగ్ షో..



రామంతాపూర్‌లో..



రామంతాపూర్ ఇందిరానగర్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీవాణి



హెచ్‌బీకాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి..



చెంగిచర్లలోని విద్యా జ్యోతి ఉన్నత పాఠశాలలో



అక్షర ఇంటర్నెషనల్ స్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు..

జాతీయ జెండాను ఎగురవేస్తున్న లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ కట్టంగూర్ హరీష్‌రెడ్డి..





చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి..



ఎస్‌టిఎఫ్, సిఐఎస్ఎఫ్ భద్రత దళాల విన్యాసాలు..



నాచారంలో జెండాను ఆవిష్కరిస్తున్న బండారి లక్ష్మారెడ్డి



జిల్లా బాలుర పాఠశాల వద్ద కార్పొరేటర్ శ్రవణ్



ఈసీఐఎల్ వద్ద చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ అనురాగ్ కుమార్..



ఉప్పల లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..



ఉప్పల్ చౌరస్తా నాలెడ్జ్ పార్కు వద్ద మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి,సిఐ గోవింద్ రెడ్డి తదితరులు



ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా పార్కు వద్ద కాంగ్రెస్ నేతలు



ఉప్పల్ జీహెచ్ఎంసి కార్యాలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తదితరులు



అల్వాల్ భాష్యం పాఠశాలలో..





బొల్లారంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఆకుల రాజేందర్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



దయానంద్‌నగర్ వెల్పేర్ అసోషియేషన్ అధ్వర్యంలో...



గౌతంనగర్‌లో ..



అల్వాల్‌లో శ్రీ ఉన్నత అటిజం పాఠశాలలో..



ఉత్తంనగర్‌లో మొక్కలు నాటుతున్న బోనగిరి సురేష్‌యాదవ్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912225470 9912220571 9505507657